COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 07 ఆగస్టు, 2023.

# మున్సిపల్ కార్మికులపై నిర్బంధానికి ఖండన

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, పారిశుద్ధ్య కార్మికులకు ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు తదితర డిమాండ్లపై (ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) పిలుపుమేరకు) రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న కార్మికులపై పోలీసులు దాడి చేసి, మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు బూటుకాళ్ళతో తన్నడం అమానుషం. సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. ఈ దాడిలో అనంతపురంలో 20 మందికి పైగా గాయాలయ్యాయి. కడపలో రవి అనే కార్మికుడి చెయ్యి పెరిగింది తలలకు గాయాలయ్యాయి. విశాఖ నగరంలో మీనాక్షి అనే కార్మికురాలు స్పృహ తప్పి పడిపోయింది. దళితులు, గిరిజనులు, బలహీనవర్గాల తరగతులకు చెందిన కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం దాడికి పాల్పడటం అమానుషం. కరోనాలో తమ ప్రాణాలు ఫణంగా పెట్టి పనిచేసినందుకు ప్రభుత్వం ఈ విధంగా రుణం తీర్చుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది. దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి